# <u>Awareness Programme on Entrepreneurship</u>

16.11.2017

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ద్రావిడ విశ్వవిద్యాలయం సహకారంతో వర్శిటీలో చివరి సంవత్సరం చదువుతున్న ఎంబీఏ, ఎంసీఏ విద్యార్థులకు **ఔత్సాహిక పారిశ్రామికవేత్తల అవగాహన సదస్సును** ప్రారంభించారు. మూడు రోజుల పాటు ఏపిఎస్ఎస్డిసి వారిచే నిర్వహించే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వర్శిటీ ఉపాధ్యక్షులు ఆచార్య ఇ.సత్యనారాయణ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా **ఆచార్య ఇ.సత్యనారాయణ** గారు మాట్లాడుతూ... ఏపిఎస్ఎస్డిసి ద్వారా ఔత్సాహిక పారిశ్రామిక వేత్తగా రాణించడానికి కావాల్సిన వ్యాపార మెళకువలు, వ్యాపార నిర్వహణ, ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారీ, మార్కెటింగ్, వివిధ రంగాల్లో వ్యాపారంలో రాణించాలనుకునే వారిని గురించి ఉదాహరణలతో ధీర్‌భాయ్ అంబాని, క్రెన్ సుబ్బారావు, భయోకాన్ ఎమ్‌డి కిరణ్‌మస్స్కా నిర్మా కార్బన్ బాయ్, మయూరి హోటల్, డికె ఆదికేశవులు నాయుడు మొదలైనవారు కష్టపడి పరిశ్రమలో రాణించడం జరిగిందన్నారు. వారిని ఆదర్శంగా తీసుకొని నైపుణ్యం జోడించి చేసేటువంటి వ్యాపారంలో మెళకువులతో, శ్రద్ధ, ఆసక్తి, ధృడ సంకల్పం, సృజనాత్మకత, కొత్తగా వ్యాపారాన్ని ఎంచుకొని వినూత్నంగా నాణ్యతతో రాణించాలన్నారు. ఈ సందర్భంగా ఏపిఎస్ఎస్డిసి వారికి, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఏపిఎస్ఎస్డిసి వారు మూడు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్స్ ఏర్పాటుకు కావలసినటువంటి ట్యాప్‌టాప్, ట్యాబ్స్, ప్రింటర్స్, ఎల్ఎఫ్‌డి మానిటర్స్, సోలార్ ఫ్యాల్, సిసి కెమెరాలు మొదలైనవి ఇవ్వడం జరిగిందన్నారు. దీని ద్వారా ఆధునిక పద్ధతులలో శిక్షణా విద్యార్థులకు అందివ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంబిఏ విభాగాధిపతి **ఆచార్య జి.ఎల్.నారాయణప్ప** గారు మాట్లాడుతూ... ఎంటర్‌ప్రినుర్‌షిప్ కాల్విటీస్ గురించి, ప్రణాళిక, జిల్లాలో వున్న వనరులు గురించి, మార్కెటింగ్ కాన్స్టింట్ గురించి తెలియజేశారు. అనంతరం ఏపిఎస్ఎస్డిసి జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ **ఆర్.లోకనాథం** మాట్లాడుతూ.... తమ సంస్థ ద్వారా ఈ కార్యక్రమాన్ని జిల్లాలోమొదటిగా ఇక్కడా నిర్వహించి, చదువుతున్న యువతకు ఉద్యోగం తరువాత ప్రత్యామ్నాయంగా స్వయం ఉపాధి ఎంచుకొని రాణించడానికి ఎలాంటి అవకాశాలు ఉన్నాయి, వివిధ విభాగాల నుంచి వచ్చేరాయితీలను, బ్యాంక్ ఋణసహాయం గురించి, మార్కెటింగ్ మెళకువులు, ప్రాజెక్ట్ నిర్వహణ, వ్యాపారాభివృద్ధికి కావల్సిన అనుమతులు, సింగిల్ విండో సిస్టమ్ గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వర్శిటీ కన్సల్‌టెంట్ నరేష్, ఏపిఎస్ఎస్డిసి ప్రతినిధులు భరత్, ఫిరోజ్, మేఘనాథ్, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


ANDHRA PRADESH STATE SKILL
DEVELOPMENT CORPORATION (APSSDC)
(Govt. of Andhra Pradesh )
ENTREPRENEURSHIP AWARENESS CAMP (EAC)

